

అంజన్న నామస్మరణతో మార్మోగిన నల్లమల

- వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం
- హనుమాన్ మహా పడిపూజ

7



మద్దిమడుగు అంజనేయ స్వామి ఆలయంలో క్యూ లైన్లలో ఉన్న భక్తులు

కనుల పండువగా తెప్పోత్సవం

- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు
- నేడు రథోత్సవం



మల్దకల్‌లో తెప్పోత్సవ కార్యక్రమానికి శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీనివాసుడిని పుష్కరిణికి తీసుకెళ్తున్న భక్తులు

7

పత్తి రైతుకు తప్పని తేమ కష్టం

- దళారులు, వ్యాపారుల వాహనాల రాకతో నిలిచిన రైతుల పత్తి బండ్లు
- సీసీఐ కేంద్రాల వద్ద పడిగాపులు
- తేమ పేరుతో మద్దతు ధరకు టోకరా..?
- వ్యాపారులతో అధికారులు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు

6



చెన్నారం గ్రామ సమీపంలో జిన్నింగ్ మిల్లు వద్ద పత్తి లోడ్‌తో అగివున్న ట్రాక్టర్లు, లారీలు

తెలంగాణ వచ్చినా ఆంధ్రలో ఉన్నట్టేనా?

- సరిహద్దు గ్రామాల ప్రజలకు అందని సంక్షేమ పథకాలు
- ప్రత్యేక రాష్ట్రంలోనూ ఆంధ్ర విద్యుత్ సరఫరా
- పట్టించుకోని నాయకులు, అధికారులు
- పథకాల అమలు కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు



ఎడమ పాతాళగంగ వద్ద ఏర్పాటు చేసుకున్న దుకాణాలు

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట అనుబంధ గ్రామమైన ఎడమ పాతాళగంగలో సూమారు 60 కుటుంబాలు ఉన్నాయి. ఈ కుటుంబాలకు జీవనోపాధి కరువై శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వచ్చిపోయే యాత్రికులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలో ఉచిత విద్యుత్, వంట గ్యాస్ పథకాల అమలుకు నోచుకోవడం లేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఈ ప్రాంతంలో నివసించే వారికి వంట గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ ఆంధ్ర ప్రదేశ్ నుంచి సరఫరా చేస్తున్నారు. అందుకే ఈ పథకాలు వారికి వర్తించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లు కూడా వస్తాయో రావో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

6

- దోమలపెంట, ఆంధ్రజ్యోతి

నిర్లక్ష్యమే నీడ

ప్రాజెక్టులు - పరిహారం -2

- ప్రాజెక్టుల నిర్వాసితులకు పాత అవార్డుల ప్రకారమే పరిహారం
- మారిన పరిస్థితుల్లో సరిపోకపోవడంతో పెరుగుతున్న డిమాండ్లు
- పీఆర్‌ఎల్‌ఐ, భీమా 2, నెట్టెంపాడు కింద ఆర్‌అండ్‌ఆర్ సమస్యలు
- కాంట్రాక్టర్లకు పెంచుతున్నప్పుడు తామేం చేశామనే అడ్డగింపులు
- ప్రాజెక్టుల పనుల జాప్యంతో ఆర్‌అండ్‌ఆర్ సమస్యలూ కీలకమే..



పీఆర్ఎల్ఐలో ముంపునకు గురైన ఉదండాపూర్ వాసుల కోసం నిర్మిస్తున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీ

ఉమ్మడి జిల్లాలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల కింద సేకరించిన భూములకు సరైన పరిహారం ఇవ్వడంలో, నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. భూ సేకరణకు నోటిఫికేషన్ వేసిన సందర్భంలో బహిరంగ మార్కెట్‌లో భూములకు ఉన్న రేట్లు, పరిహారం చెల్లించే సమయానికి ఉన్న రేట్లకు చాలా తేడా ఉంటోంది. పునరావాసంలో కూడా ఇళ్ల స్థలాల కేటాయింపు నుంచి మౌలిక వసతుల కల్పన వరకు ప్రభుత్వ చిత్తశుద్ధి కనిపించడంలేదు. భూసేకరణ చట్టాలు సూచిస్తున్నట్లుగా నిర్వాసితుల త్యాగానికి కనీసంగానైనా ఉపశమనం కలుగడంలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే మహబూబ్‌నగర్ జిల్లా ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం ఎందుకు పెంచరనే ప్రశ్నలు తలెత్తాయి. ఏకంగా అధికార పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కాంట్రాక్టర్లకు అంచనా వ్యయం పెంచే ప్రభుత్వాలు నిర్వాసితులకు మాత్రం ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా పరిహారం ఎందుకు చెల్లించరని ఇటీవల ప్రశ్నించడం సమస్య తీవ్రతను తెలుపుతోంది. ఈ స్థితిలో జిల్లాలో పెద్ద సమస్యగా ఉన్న పునరావాసాన్ని పట్టించుకోవాల్సి ఉంది.

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

6

కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి రూ.8 కోట్లు

- రాష్ట్రంలోనే ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతా
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రంలో మునిసిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య, కౌన్సిలర్లు

కొల్లాపూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ మునిసిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో రూ.8 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన తరుణంలోని కొల్లాపూర్ మునిసిపాలిటీకి ఎప్పుడు లేని విధంగా రూ.8 కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు. ఈ నిధుల ద్వారా కొల్లాపూర్ మునిసిపల్ ప్రజలకు కావాల్సిన వసతులు సమకూరుతాయన్నారు. పనులను వేగవంతంగా నాణ్యతగా చేయాలని అధికారులను, మునిసిపల్ పాలక మండలిని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లికి ఆ వార్డు ప్రజలు, కౌన్సిలర్లు సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య, వైస్ చైర్మన్ మహమూదా బేగం, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిలర్లు, సింగిల్ విండో డైరెక్టర్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కృషి

- కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వసతి గృహ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. శనివారం పట్టణంలోని సాంఘీక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన యూనిఫాం, డైట్ కార్యక్రమాన్ని ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ఆహార ప్రణాళిక అమలవుతోందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని పదోతరగతిలో వంద శాతం ఫలితాలను సాధించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200శాతం పెంచిందన్నారు. పట్టుదలతో చదవి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అనంతరం ఎస్ వోపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బీవీ రమణ, బీసీ సంక్షేమశాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని సరోజ ఉన్నారు.



ఎస్‌వోపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేస్తున్న ఎస్పీ, కలెక్టర్

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ కోసం ఎంతో కృషి చేస్తోందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీల నేపథ్యంలో శనివారం మర్రికుంటలోని వసతి గృహంలో కొత్తడైట్ మెనూ చార్ట్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం కొత్త డైట్ మెనూ అమలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త డైట్ మెనూ ద్వారా విద్యార్థులకు చక్కటి ఆహారం లభించనుందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ అనే పద్దతి లేదని, కేవలం మన రాష్ట్రంలో మాత్రమే ఇంత గొప్ప కాన్సెప్ట్ ఉందని అన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాల్ని వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్ అధికారులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే రాష్ట్రం ఒకే మెనూ అమలు

- రాష్ట్ర గిరిజన గురుకులాల కార్యదర్శి డాక్టర్ శరత్
- మన్ననూరు పీటీజీ గురుకులంలో కొత్త డైట్ మెనూ ఆవిష్కరణ



డైట్ మెనూ ఆవిష్కరిస్తున్న డాక్టర్ శరత్, (కుడి నుంచి) ఆర్‌సీవో కల్యాణి, ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, డీటీడీవో ఫిరంగి, పీటీజీ ప్రిన్సిపాల్ గోవర్ధన్

మన్ననూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలన్నింటిని ఒకే గొడుగు కిందకు చేరుస్తూ.. డైట్ చార్జీలను పెంచుతూ ఒకే రాష్ట్రం ఒకే మెనూ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర గిరిజన గురుకులాల కార్యదర్శి డాక్టర్ శరత్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు ఆదిమ వాసీ గిరిజన గురుకుల విద్యాలయం (పీటీజీ)లో కొత్త మెనూ డైట్‌చార్జీల పెంపుదలకు సంబంధించిన డైట్ మెనూ, చాట్ బోర్డులను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 17 ఏళ్లుగా హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలు పెంచక పోవడంతో, నిర్వాహకులకు ఆర్థిక భారమై విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యతగా ఉండేది కాదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైట్ చార్జీలను 200 శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయం విద్యార్థులకు వరం లాంటిదన్నారు. ప్రతీ రోజు గురుకులాల్లో ఉండే ప్రిన్సిపాల్ వార్డెన్, ఉపాధ్యాయులు వంటలు రుచి చూసిన ఫొటోలను గురుకులాల గ్రూపులో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అనంతరం అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేసి కొత్త మెనూను పరిశీలించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీఈ వెంకటేశ్వర సింఘ్, ఐటీడీఏ ఏవో జాఫర్ హుసేన్, పీటీజీ ప్రిన్సిపాల్ గోవర్ధన్ పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 155 కేంద్రాలు..
- హాజరుకానున్న 51,600 మంది అభ్యర్థులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్/నారాయణపేట/వనపర్తి అర్బన్/నాగర్‌కర్నూల్ టౌన్/ గద్వాల క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆది, సోమవారాల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఐదు జిల్లాల్లో 155 కేంద్రాల్లో 51,600 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

రెండు రోజుల పాటు పరీక్షలు

పరీక్షలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ ఎబిలిటీస్) ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, పేపర్ 2 (హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ) మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు ఉంటుంది. సోమవారం పేపర్ 3(ఎకనామి అండ్ డెవలప్‌మెంట్) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, పేపర్-4 (తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్) మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించనున్నారు.

నిమిషం ఆలస్యమైనా..

అభ్యర్థులు పరీక్ష సమయానికి 30 నిమిషాలు ముందుగానే కేంద్రంలోకి వెళ్లాలి. నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కలెక్టర్ విజయేందిర బోయి రీజనల్ కో-ఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్, రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. సబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, మార్గదర్శకాలను జారీ చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు నలుపు లేదా నీలం బాల్ పాయింట్ పెన్ను, లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూ అనుమతించరు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా సమయంలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు బంద్ చేయాలని అధికారులు ఆదేశించారు.



వివరాలు వెల్లడిస్తున్న నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్

జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కేంద్రాలు, అభ్యర్థుల వివరాలు

జిల్లా	అభ్యర్థులు	కేంద్రాలు
మహబూబ్‌నగర్	20,584	54
నారాయణపేట	3994	13
వనపర్తి	8569	31
నాగర్‌కర్నూల్	9731	32
గద్వాల	8722	25

టమాట అగ్వ..

- బాక్స్ ధర రూ.30 నుంచి 70 రూపాయలే..
- 15 రోజుల క్రితం బాక్స్ ధర రూ.1,300 నుంచి రూ. 1,500
- రవాణా చార్జీలు రావడం లేదంటున్న రైతులు

అయిజ, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆకాశాన్నంటిన టమాట ధరలు అమాంతం పడిపోయాయి. సామాన్యులకు చుక్కలు చూపించిన టమాట నేడు రైతులకు కన్నీరు పెట్టిస్తున్నది. ఒక బాక్స్ టమాట 15 రోజుల క్రితం రూ. 1,300 నుంచి రూ.1,500 వరకు ధర పలికింది. శనివారం ఒక బాక్స్ రూ. 30 నుంచి రూ. 70కి పడిపోయింది. దీంతో టమాట సాగుచేసిన రైతులు ఆటో కిరాయి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కిలో రూ. 40 నుంచి రూ. 50 వరకు పలికింది. ప్రస్తుతం కిలో రూపాయి కూడా రావడం లేదు. శనివారం అయిజకు చెందిన పార్వతి అనే మహిళా రైతు మార్కెట్‌కు టమాట బాక్స్‌లు తీసుకువచ్చింది. నాలుగు బాక్స్‌లు రూ.40 చొప్పున విక్రయించగా రూ. 240 వచ్చింది. మరో మూడు బాక్స్‌లు రూ.30 చొప్పున విక్రయించగా రూ.90 వచ్చింది. మరొక బాక్స్ రూ. 20 చొప్పున విక్రయిస్తే రూ. 20 వచ్చింది. మొత్తం ఎనిమిది బాక్స్‌లు విక్రయిస్తే రూ. 350 వచ్చింది. హమాలీ, కమీషన్ పోను రైతుకు మిగిలింది రూ. 140 మాత్రమే. దీంతో ఆటో కిరాయి కూడా రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



మార్కెట్‌లో కుప్పగా పోసిన టమాటలు

రేషన్ బియ్యం పట్టివేత



మినీరైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం

7

- 142 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్
- వ్యవసాయ పొలంలో మినీ రైస్ మిల్లు

నిర్లక్ష్యమే నీడ

- ప్రాజెక్టుల నిర్వాసితులకు పాత అవార్డుల ప్రకారమే పరిహారం
- మారిన పరిస్థితుల్లో సరిపోకపోవడంతో పెరుగుతున్న డిమాండ్లు
- పీఆర్ఎల్ఐ, భీమా 2, నెట్టెంపాడు కింద ఆర్అండ్ఆర్ సమస్యలు
- కాంట్రాక్టర్లకు పెంచుతున్నప్పుడు తామేం చేశామనే అడ్డగింపులు

ప్రాజెక్టులు - పరిహారం -2



వట్టెం ఆర్అండ్ఆర్ కాలనీలో భాగంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల



కానాయపల్లి వద్ద నిర్మిస్తున్న ఆర్అండర్ ఆర్ కాలనీ

మహబూబ్‌నగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : సాగునీటి ప్రాజెక్టులకు భూ సేకరణ అత్యంత అవసరం.. అందులో భూములు, ఇల్లు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం అందించి పునరావాసం కల్పించడమూ ప్రభుత్వాల విధి. కానీ, ప్రాజెక్టుల వద్ద నిర్వాసితుల పట్ల ప్రభుత్వాలు కొంత కఠినంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టర్లకు మాత్రం మారిన రేట్ల ప్రకారం అంచనాలు పెంచి బిల్లులు చేస్తున్నాయి. అంచనాలు పెంచినా ప్రాజెక్టులు పూర్తికాక పోగా నిర్వాసితులు తమ పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తున్నారు. దీనివల్ల జాప్యం అనివార్యమవుతోంది. 2013 చట్టం రాకముందు రాష్ట్రంలో భూసేకరణకు చాలా తక్కువ మొత్తం చెల్లించేవారు. ఆ చట్టం వచ్చిన తర్వాత అనేక వెసులుబాట్లు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం జీఓ 123 ని ప్రయోగించి భూసేకరణ, ఆర్అండ్ఆర్ వన్‌టైం సెటిల్‌మెంట్లకు పూనుకోవడంతో కొన్నిచోట్ల చాలా ఇబ్బందులను నిర్వాసితులు ఎదుర్కొన్నారు. ఒక కటాఫ్ తేదీ నిర్ణయించి అప్పటి వరకే అవార్డు చేసి పరిహారం నిర్ణయిస్తున్నారు. కానీ, అవార్డు అయిన రెండేళ్లలోపు సెటిల్‌మెంట్లు జరగడం లేదు. ప్రాజెక్టు ప్రారంభం కటాఫ్ తీసుకుంటే దాని పూర్తి, ఆర్అండ్ఆర్ సెంటర్లలో వసతులు కల్పించి షిఫ్ట్ చేయడం వంటి తాత్సారాల వల్ల ఆ కటాఫ్ తేదీ సమయంలో మైనర్లుగా ఉన్నవారు మేజర్లుగా మారడం, వారికి వివాహాలు అవుతున్నాయి. దీంతో తమకూ పరిహారం కావాలని డిమాండ్లు వస్తున్నాయి. ప్రభుత్వం ఆర్అండ్ఆర్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తే సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది.

కాలనీల ఏర్పాటులో సమస్య..

పాలమూరు- రంగారెడ్డిలో మొత్తం నాలుగు రిజర్వాయర్లను నిర్మిస్తుండగా నార్లాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన 208 కుటుంబాలకు జీవో 2013 ప్రకారం పరిహారం ఇచ్చారు. కానీ, వారికి నివాస గృహాలు కేటాయించలేదు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 123 జీవో ప్రకారం 110 కుటుంబాలకు నివాస స్థలాలు ఏర్పాటు చేయాలి. ఎల్లూరు శివారులో సర్వే నెంబర్ 622, 623 లలో 10.10 ఎకరాల భూమి కోసం గ్రామ సభలో తీర్మానం చేశారు. ఆ భూమి వివాదంలో ఉండడంతో నిర్వాసితులకు నివాస స్థలాలు అందలేదు.

ఉదండాపూర్ తంటాలు..

ఉదండాపూర్ రిజర్వాయర్‌లో వల్లూరు, ఉదండాపూర్, రేగటిపట్టితండా, చిన్నగుట్టతండా, శ్యామగడ్డ తండా, తుమ్మలకుంట తండా, ఇంటిగుడిసె తండాలు ముంపునకు గురయ్యాయి. మొత్తం 2850 కుటుంబాలు నిర్వాసితులయ్యారు. ఇటీవల తండాలలోని కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 16.32 లక్షలు ఇచ్చారు. ఇక్కడ రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు అడుగుతున్నారు. పునరావాస కాలనీలలో ప్రస్తుతం లేఅవుట్ పూర్తయ్యింది. ప్లాట్లుగా విభజించారు. విద్యుత్ లైను ఏర్పాటు, వాటర్ ట్యాంకులు(ఓహెచ్ఆర్ఎస్), కమ్యూనిటీ భవనాలు, పీహెచ్‌సీలు, ప్రార్థనామందిరాలు, పాఠశాలలు నిర్మించాల్సి ఉంది. ఆర్అండ్ఆర్ నోటిఫికేషన్ తేదీని కటాఫ్‌గా తీసుకోకుండా, ప్రస్తుత తేదీని పరిగణలోకి తీసుకొని 18 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ముంపు గ్రామాలలో చేపట్టిన సామాజిక, ఆర్థిక గణనలో స్ట్రక్చర్ విలువతో పాటు ఓపెన్‌ప్లాట్లకు గజానికి ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏదుల రిజర్వాయర్‌లో బండరావిపాకుల ఆర్అండ్ఆర్ సెంటర్ కోసం 22.29 ఎకరాలు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కింద బండరావిపాకుల, కొంకలపల్లి గ్రామాల్లో 644 ఇళ్లు ముంపునకు గురయ్యాయి. బండరావిపాకులలో 978 మంది, కొంకలపల్లిలో 321 మంది నిర్వాసితులకు ప్యాకేజీ అందజేశారు. వివాహమైన వారికి రూ. 12.54 లక్షలు, మిగతా వారికి రూ. 5 లక్షలు ఇచ్చారు. కానాయపల్లి వద్ద నూతన కాలనీ నిర్మించారు. బండరావిపాకుల 978 మందికి గాను 515 మందికి స్థలాలు ఇవ్వగా ఇంకా 463 మందికి ఇవ్వలేదు. వాటి కోసం 8 ఎకరాలు సేకరించడానికి ప్రకటన ఇచ్చారు. ఇక కొంకలపల్లిలో 321 మందికి స్థలాలు కేటాయించగా పట్టాలు మాత్రం ఇప్పటి వరకు ఇవ్వడం లేదు. వట్టెం రిజర్వాయర్ కింద కారుకొండ తండా, అంకపల్లి, అంకపల్లి తండా, జికుంట తండా, రామ్‌రెడ్డిపల్లి తండాలు ముంపునకు గురయ్యాయి. మొత్తం 566 కుటుంబాలు ముంపునకు గురికాగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సెటిల్ అయ్యింది. నిర్వాసితులు కాలనీల్లో ఇళ్లు కట్టుకున్నారు. రూ. 22 కోట్ల వ్యయంతో కాలనీలో మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయి. రూ. 12.50 లక్షలు ఇచ్చారు. 18 సంవత్సరాలు నిండిన వారికి రూ. 7.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

దశాబ్దాలుగా పెండింగ్‌లోనే...

పాలమూరు- రంగారెడ్డి మాత్రమే స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రారంభించిన ప్రాజెక్టు కాగా మిగతావి 2005లో జలయజ్ఞంలో భాగంగా ప్రారంభించినవే. అయితే వాటిలో కల్వకుర్తి కింద ఆర్అండ్ఆర్ సమస్య లేదు. భీమా ఫేజ్ 2 కింద ఆర్అండ్ఆర్ సమస్య ఉన్నది. శంకరసముద్రం రిజర్వాయర్‌లో కానాయపల్లి గ్రామం ముంపునకు గురైంది. 2246 మంది నిర్వాసితులు కాగా ఆర్అండ్ఆర్ సెటిల్‌మెంట్ పూర్తయ్యింది. ఇక్కడ పునరావాస కాలనీలు నిర్మించలేదు. మొత్తం 111 ఎకరాలు కేటాయించి రోడ్లు, చిన్నచిన్న నిర్మాణాలు పూర్తిచేయగా డ్రైనేజీ, ప్లాట్లు చదును చేయలేదు. ఆర్అండ్ఆర్ కాలనీ గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయి. ఆ గ్రామం ఖాళీ చేస్తే మిగతా బండ్ పూర్తిచేసి సుమారు 21 వేల ఎకరాలకు నీరందించవచ్చు. రంగ సముద్రంలో నగరాల పునరావాసంలో 986 ముంపు బాధితులు కాగా, శ్రీరంగాపురం రాజుల గట్టు పునరావాస కేంద్రంలో 71 పునరావాస బాధితులు ఉన్నారు. ముంపు బాధితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఇచ్చారు. ఇక నెట్టెంపాడు కింద చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తున్నారు. ఏళ్లుగా పనులు జరుగకపోవడం వల్ల నిర్వాసితులు ఊరు ఖాళీ చేయలేదు. ఈ ఏడాది వర్షాలతో గ్రామంలోకి నీళ్లు వచ్చాయి. ఆర్ఆర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినా గ్రామస్థులు కదలకపోవడంతో మూడు నెలల క్రితం కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామస్థులతో మాట్లాడి షిఫ్టింగ్ చార్జీలను అందించారు. అయితే ఆర్ఆర్ సెంటర్‌లో మౌలిక వసతులు లేకవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వం న్యాయం చేస్తుందనే నమ్మకం ఉంది



రైతు సంక్షేమ కోసం అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం శంకర సముద్ర రిజర్వాయర్ చేపట్టగా, ఇప్పటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్మాణ పనులు పూర్తి చేసి నిర్వాసితులకు న్యాయం చేస్తుందనే నమ్మకం ఉంది. కానాయపల్లి నిర్వాసితులను బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది. అందులో భాగమే కుడి కాలువ ఆయకట్టుకు సాగు నీరు అందించలేదు. మిస్సింగ్ అయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించి, పునరావాసంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.

- రావుల కరుణాకర్‌రెడ్డి, కానాయపల్లి నిర్వాసితుడు

పునరావాసం ప్యాకేజీని రెట్టింపు చేయాలి



పునరావాసం ప్యాకేజీని రూ.16,30,200లకు రెట్టింపు చేయాలి. భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు అందించే ఇంటి స్థలాల్లో ఇళ్లు నిర్మాణం చేయాలి. గతంలో ముంపు గ్రామాలలో చేపట్టిన సామాజిక, ఆర్థిక గణనలో ఇళ్ల పరిహారం ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా చెల్లించాలి. పరిహారంతో పాటు ఇంటి స్థలాలు ఒకే పర్యాయం ఇవ్వాలి.

రామాంజనేయులు, ఉదండాపూర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి, చిత్రంలో ఎమ్మెల్యే జీఎంఆర్

వారబంది పద్ధతిన నీటి విడుదల

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 25 నుంచి వారబంది పద్ధతి ద్వారా ఆయకట్టుకు నీరు విడుదల చేస్తామని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం కలెక్టర్ అధ్యక్షతన సాగునీటి సలహా మండలి సమావేశం కలెక్టరేట్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి, సాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ శాఖల అధికారులు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు. యాసంగి 2024-25 సీజన్‌కు కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టుకు నీరు విడుదలకు సాగునీటి సలహా మండలి సభ్యులు, రైతులతో చర్చించి డిసెంబరు 25 నుంచి నీరు విడుదలకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఈ నెల (డిసెంబరు) 25 నుంచి వారబందీ పద్ధతిలో ఏప్రిల్ 15 వరకు నీటి విడుదలకు సాగునీటి సలహా మండలిలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అదే విధంగా డిస్ట్రిబ్యూటరీ కాల్వలో పూడిక తీయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. అనంతరం పెండింగ్ పనులపై చర్చించారు. కాల్వల నుంచి మోటార్ల ద్వారా అక్రమంగా నీటిని వాడుకుంటే అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, సాగునీటి శాఖ ప్రాజెక్ట్ సీఈ రమణారెడ్డి, ఎస్ఈ చక్రధరమ్, ఈఈలు ప్రతాప్ సింగ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాలం చెల్లిన చిప్స్.. ఎలుకలు తిన్న డ్రైఫ్రూట్స్

ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో వెలుగు

సంతోష్ ఫుడ్స్, పిస్తా హౌస్ హోటల్‌లో హానికర పదార్థాల గుర్తింపు



పిస్తాహౌస్‌లో ఎలుకలు కొరికిన డ్రైఫ్రూట్స్

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందాలు శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని సంతోష్ ఫుడ్స్, పిస్తా హౌస్ హోటళ్లలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.60,500 విలువైన ఆహార పదార్థాలను సీజ్ చేయడంతో పాటు పలు రకాల ప్రమాదకర వస్తువులను సైతం ధ్వంసం చేశారు. అదే విధంగా ఆయా యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. ఏనుగొండలోని సంతోష్ ఫుడ్స్ తయారీ గోదాంలో కాలం చెల్లిన చిప్స్, నంకీన్స్, వేయించిన పల్లీలు, కారా, మిక్చర్‌ను గుర్తించారు. అదే విధంగా కాలం చెల్లినా లైసెన్స్ నంబర్‌ను ముద్రించి విక్రయాలను కొనగించడం కూడా కనిపెట్టారు. ప్యాకేజ్‌డ్ ఆహార ఉత్పత్తులపై పదార్థాల జాబితా, బ్యాచ్ నంబర్, లేబులింగ్ వివరాలు లేవు. ప్రమాదకరమైన యూరియా బ్యాగులలో పల్లీల వంటి ఆహార పదార్థాలను నిల్వ చేసి ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తున్నట్లు తనిఖీలో తేలింది. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకమైన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నందున ఫుడ్‌సేఫ్టీ చట్టం ప్రకారం వారికి నోటీసులు జారీ చేశారు. అదే విధంగా రూ.20,500 విలువ గల రీ యూజ్‌డ్ నూనె, ఆలుగడ్డలు, రూ.60,500 విలువైన చిప్స్, పల్లీలు, నంకీన్స్ ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. హౌసింగ్ బోర్డు వద్ద గల పిస్తా హౌజ్‌లో అపరిశుభ్ర వాతావరణం చూసి అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టోర్ రూంలో రోడెంట్ ఇన్‌ఫెక్షన్‌తో కూడిన ఆప్రికాట్స్ డ్రై ఫ్రూట్స్‌ను ఎలుకలు కొరకడం గుర్తించారు. దాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అంతేకాకుండా హానికరమైన 160 కేజీల టీ పౌడర్‌ను, మూడు కేజీల యాలాకులను గుర్తించి వాటిని సీజ్ చేశారు. వంటగదుల్లో డ్రైనేజీ వ్యవస్థ బ్లాక్ అయ్యి ఉండడం, వివిధ ఫుడ్ కలర్స్, ఇతర రసాయనాలు ఉండడం, వంట పదార్థాలపై ఈగలు, దోమలు వాలుతుండడం చూసి యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజుల్లో సరిచేసుకోలేకపోతే వారి లైసెన్సులను శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు రోహిత్‌రెడ్డి, శ్రీశిక, జగన్నాథం, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చినా ఆంధ్రలో ఉన్నట్టే

- సరిహద్దు గ్రామాల ప్రజలకు అందని సంక్షేమ పథకాలు

దోమలపెంట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఎర్పడి పదేళ్లైనా తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదు.

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట ఎడమ పాతాళగంగ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందడం లేదు. అమ్రాబాద్ మండలం దోమలపెంట అనుబంధ గ్రామమైన ఎడమ పాతాళగంగలో సూమారు 60 కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వం పరంగా వీరికి ఎటువంటి ఉపాధి అవకాశాలు దొరకడం లేదు. శ్రీశైలం వచ్చిపోయే యాత్రికులపైనే ఆధారపడి జీవనం సాగుతోంది. వీరు కూలీ పనులు చేస్తూ.. చేపల వేటతో పాటు పుట్‌బోలు నడుపుతూ యాత్రికులను నమ్ముకొని జీవనం వెల్లదీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందడం లేదు. దోమలపెంట, ఈగలపెంట ఎడమ పాతాళగంగ గ్రామాలకు సబ్సిడీ సిలిండర్ పథకం అమలుకావడం లేదు. ఇందిరమ్మ ఇళ్లు కూడా వస్తాయే రావో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కారణం ఆంధ్రప్రదేశ్ లింగాల గట్టు ప్రాంతం నుంచి విద్యుత్ సరఫరా అవుతోంది. సిలిండర్లు కూడా అ ప్రాంతం నుంచే వస్తున్నందున్న ఈ రెండు పథకాలు అమలు కావడం లేదని పాతలగంగ గ్రామస్థులు వాపోతున్నారు. ఈ సమస్యను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు పలుమార్లు విన్నవించినా పరిష్కారం కాలేదని వాపోతున్నారు. అధికారులు, నాయకులు స్పదించి టీజీ ఎస్పీడీసీఎల్ నుంచి విద్యుత్ సరఫరా చేస్తే తప్పా సమస్య పరిష్కారానికి అవకాశం లేదు. ఈ గ్రామాలలో సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఎడమ పాతాళగంగ

ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలి



మా గ్రామంలో నివసిస్తున్న వారు చరు వ్యాపారం, కూలీ పనులు చేసుకొని బతికేవాళ్లమే.. మాకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు కావడం లేదు. బిల్లులు సకాలంలో చెల్లించకపోతే పూర్తిగా గ్రామానికే కరెంట్ సరఫరా నిలిపి వేస్తున్నారు. దీంతో తాగునీటి సమస్య కూడా ఏర్పడుతుంది.

- రాఘవేందర్, ఎడమ పాతాళగంగ

ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయాం



ఉచిత విద్యుత్ సమస్య, సిబ్సిడీ సిలిండర్ల సమస్య పరిష్కరిం చాలని అచ్చంపేట ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయాం. అధికారులతో మాట్లాడి ఎడమ పాతళగంగకు ప్రత్యేకంగా విద్యుత్‌లైన్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. తొందరగా సమస్య పరిష్కరిస్తే పేదలకు మేలు జరుగుతుంది.

- జెడ్డ గురువయ్య, పాతాళగంగ

సబ్సిడీ పథకాల అమలు తెలియదు

అమ్రాబాద్ ఎంపీడీవోగా ఇటీవలే బాధ్యతలు తీసుకున్నాను. పాతాళగంగ, దోమలపెంట, ఈగలపెంటలో వంట గ్యాస్, ఉచిత విద్యుత్ పథకాలు అమలు కాని విషయం తెలియదు. త్వరలోనే సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తా. - జగదీష్, ఎంపీడీవో

నకిలీ సర్టిఫికెట్ల దందాలో ముగ్గురి అరెస్టు

అచ్చంపేటటౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అచ్చంపేట పట్టణంలోని ఆశ్రమ పాఠశాల రికార్డులను తారుమారు చేసిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచారు. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల లింగస్వామి ఫిర్యాదు మేరకు అటేండర్ ఎల్లయ్య, సహకారంతో రవీందర్, పూలే నాయక్‌తండాకు చెందిన ఉపాధ్యాయుడు అనిల్ రికార్డులను ట్యాంపరింగ్ చేశారని, వారిని అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరుపరుచగా సివిల్ న్యాయాధికారి విజయ్‌కుమార్ 14రోజులు రిమాండ్ విధించారని తెలిపారు. నిందితులను జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

అమ్రాబాద్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): అమ్రాబాద్ మండలం జంగంరెడ్డి పల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను డిప్యూటీ సీఈవో గోపాల్ శనివారం తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త మెనూపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో జగదీశ్వర్, ఎంపీవో వెంకటయ్య ఉన్నారు.

బంగారం అపహరణ

గద్వాల క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గద్వాల పట్టణంలోని హమాలీ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ కల్యాణ్ కుమార్ వివరాలిలా ఉన్నాయి. హమాలీకాలనీలో నివాసం ఉంటున్న మల్లికార్జున్ ఇంటికి తాళం వేసి కర్నూల్‌కు వెళ్లారు. శనివారం ఇంటికి తిరిగి వచ్చేలోగా ఇంట్లో ఉన్న పది గ్రాముల బంగారం చోరీ జరిగిందన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పత్తి రైతుకు తప్పని తేమ కష్టం

-సీసీఐ కేంద్రాల వద్ద పడిగాపులు

-తేమ పేరుతో టోకరా



కొనుగోళ్లు నిలిచిపోవడంతో చెన్నారం సమీపంలోని జిన్నింగ్ మిల్లు వద్ద పత్తి ట్రాక్టర్‌పై కునుకు తీస్తున్న రైతు

అచ్చంపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగులో పడే ఇబ్బందుల కంటే పండించిన పంటను విక్రయించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందులోనూ పత్తిరైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తికొనుగోళ్లు చేస్తున్నా... అధికారులు, మిల్లుల యజమానులు కుమ్మక్కై పత్తి నల్లబారిందని, తేమ ఉందని, వ్యర్థాలు ఉన్నాయని కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మద్దతు ధరకంటే తక్కువకు విక్రయించాలని, ఒక ట్రాక్టర్ లేదా లారీ లోడు పత్తికి రెండు, మూడు క్వింటాళ్లు తక్కువ చేసి తీసుకునేందుకు కొందరు బ్రోకర్లు ఒప్పందాలు చేసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.

ప్రభుత్వం సీసీఐ ద్వారా జిల్లాలో 18 జన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొనుగోళ్లు ప్రారంభించిన నాటి నుంచి ఈ నెల 10 వరకు జిల్లాలో 22,900 మంది రైతుల నుంచి 6,67,346 కిట్వాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. పత్తి కొనుగోలులో జ్యాపం జరుగుతుండటంతో రైతులు సీసీఐ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

ప్రైవేటు వ్యాపారుల జోరు

రైతులకు పత్తివిత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు తదితర ఖర్చుల కోసం అప్పు ఇచ్చిన వ్యాపారులు, దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. మిల్లు యజమానులు, అధికారులు దళారులతో కుమ్మక్కై రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వాహనాల కంటే దళారులు, వ్యాపారుల వాహనాలే అధికంగా ఉంటున్నాయి. రైతులు పడిగాపులు కాస్తున్నారు.

మూడు రోజులు ఇక్కడే ఉన్నా



పత్తివిక్రయించేందుకు వస్తే మిల్లు వద్ద ఎక్కువ వాహనాలు ఉన్నాయి. అధికారులు, మిల్లు యజమానులు కలిసి తెలిసిన వాళ్ల పత్తి బండ్లను లోపలికి పంపిస్తున్నారు. రైతులను ఎవరూ పట్టించుకోవడం లేదు. నా వంతు వచ్చేదాక ఇక్కడే ఉండాల్సి వస్తుంది. ఇప్పటికే పత్తి తీసుకువచ్చి మూడు రోజులైంది.

-సైదులు, పాలిశెట్టిపల్లి

అమ్మకానికి వస్తే కొంటలేమన్నారు



ట్రాక్టర్‌లో పత్తి నింపుకొని పత్తి మిల్లు కాడికి వస్తే ఇయాల కొంటలేమని చెప్పుతుండ్రు. మరి ఎప్పుడు కొంటారో ఏమో చలికి సస్తున్నం. ఇంటికి వెళ్దామంటే ఎవరైన పత్తి తీసుకుంటారేమోనని భయం., దర కూడా సరిగ్గా ఇస్తలేరని అంటుండ్రు. పత్తి బాగానే ఉంది. మంచి ధర పెట్టాలే.

- చక్రు, తిరట్వానిపల్లి

ఆలయ అభివృద్ధికి కృషి

- ఉమామహేశ్వరంలో భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్



ఉమామహేశ్వరంలో మీడియాతో మాట్లాడుతున్న బోడే రామచంద్ర యాదవ్

అచ్చంపేటటౌన్/ పదర, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో శనివారం భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఈశ్వరుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయం ఆవరణలో ఈవో శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి శాలువాతో సత్కరించారు. భక్తులు పాపనాశిని గుండంలో పుణ్యస్నానాలు ఆచరించి ఈశ్వరునికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, గణపతి, అయ్యప్పస్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో యదవ సంఘం నాయకులు కాశన్న యాదవ్, నారాయణ, బాలరాజు, డైరెక్టర్లు, పవన్, నాయకులు పాల్గొన్నారు.

మద్దిమడుగు ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

నల్లమల ప్రాంతంలోని మద్దిమడుగు అభివృద్ధికి కోసం సహకరిస్తామని బీసీవై జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. ఆయన శనివారం మండలంలోని మద్దిమడుగు బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ ఈవో రంగాచారి, ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసి, శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నల్లమలలోని ఉమామహేశ్వరంతో పాటు, మద్దిమడుగు పణ్యక్షేత్రాలలో దర్శనం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

మద్దిమడుగులో నిత్య అన్నదాన కార్యక్రమానికి తమవంతుగా రెండు లక్షల రూపాయలు, ఉమా మహేశ్వరం ఆలయానికి రెండు లక్షల రూపాయలు ఇస్తామన్నారు. అదే విధంగా మండలంలోని శ్రీ కృష్ణ ఆలమ అభివృద్ధికి రూ.2లక్షలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర యువజన నాయకులు ఎలిశెట్టి అశోక్, అఖిల భారత యాదవ సంఘం నాయకులు కాశన్న యాదవ్,శివ రాములు యాదవ్, సురేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్, వివిధ సంఘాల నాయకులు గోలి శ్రీను,వెంకట్ తదితరులు ఉన్నారు.

అదానీ, అంబానీలకే దేశ సంపద

- సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు



డప్పు వాయిస్తున్న బీవీ రాఘవులు

అచ్చంపేట టౌన్ డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు దేశ సంపదలను కట్టబెడుతోందని, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసేందుకే ఆ పార్టీ ప్రభుత్వం పనిచేస్తోందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. సీపీఎం జిల్లా మూడో మహాసభలు శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల పక్షాన నిలబడుతుందన్నారు. అదానికే రూ.16వేల కోట్ల కట్టబెట్టిందని ఆరోపించారు. పేదవాడు తిండి లేక జీవనం కొనసాగిస్తుంటే పెట్టుబడుదారులు భూస్వాములు రోజురోజుకు సంపన్నులుగా ఎదుగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలతో డైవర్షన్ రాజకీయాలు చేస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. పార్టీలు ప్రజల పక్షాన పోరాడాల్సింది పోయి రాజకీయ విమర్శలకు మాత్రమే పరిమతమవుతున్నారన్నారు. ప్రజలు, కార్మికులు, కర్షకుల కోసం అనినిత్యం పనిచేస్తున్నది సీపీఎం ఒక్కటే అన్నారు. గోరటి వెంకన్న జానపద పాటలతో అకట్టుకున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలతో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన్‌వెస్లీ సాగర్, రాష్ట్ర నాయకులు భూపాల్ వెంకట్ రాములు, ధర్మనాయక్, జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శులు దేశనాయక్, ఆర్ శ్రీనివాసులు, గీత, ఆంజనేయులు, మల్లేష్, శంకర్ నాయక్, నిర్మల, వర్ధం సైదులు, శివకుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


భార్గవ్ (ఫైల్)

అయిజటౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన భార్గవ్ (38) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... అయిజ పట్టణానికి చెందిన భార్గవ్, పల్లవి దంపతులు ఈ నెల 9వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యాగంటిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. కుటుంబ కలహాలు, మానసిక ఇబ్బందుల వల్ల వారు ఈ చర్యకు పాల్పడగా గమనించిన కొందరు వారిని బనగానిపల్లె ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులు వెళ్లి ఆరోగ్యం కుదుటపడిన తరువాత వారిని అయిజకు తీసుకువచ్చారు. శుక్రవారం భార్గవ్‌కు మళ్లీ అనారోగ్యం బారినపడగా గద్వాల ఆసుపత్రికి తీసుకువెళ్లారు. శనివారం మధ్యాహ్నం గద్వాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య , కూతురు ఉన్నారు.

● హన్వాడ, (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని కిష్టంపల్లితండా గ్రామ పంచాయతీలోని పచర్లతండాకు చెందిన కిషన్‌నాయక్(56) హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 12న అమ్మాపూర్‌తండా సమీపంలో కిషన్‌నాయక్ మోటార్‌సైకిల్‌పై హన్వాడకు వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన అతన్ని హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కూతురు ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

● మహమ్మదాబాద్, (ఆంధ్రజ్యోతి): కుక్క కరవడంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో ఉండే కాశీమయాన్ (42) ఈ నెల 10న రాత్రి ఇంటి బయట నిద్రిస్తుండగా రాత్రి 10.30 ప్రాంతంలో కుక్క కరిచింది. దీంతో వెంటనే గ్రామంలోని ప్రైవేట్ క్లినిక్‌లో చికిత్స చేయించారు. తగ్గక పోవడంతో రెండు రోజుల తరువాత 13న చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు మృతుడి బంధువు పుట్టి వీరప్రతాప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

గద్వాల క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ(45) శుక్రవారం మృతి చెందిందని పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ శనివారం తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ రోడ్‌లో శుక్రవారం ఓ గుర్తుతెలియని మహిళను వాహనం ఢీకొట్టి వెళ్లిందన్నారు. ఈ సంఘటనలో ఆ మహిళ మృతి చెందిందన్నారు. శవాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉంచామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధురాలిపై దాడి: నగదు అపహరణ

నవాబ్‌పేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇంటి వద్ద ఉన్న ఓ వృద్ధురాలిపై దాడిచేసి నగదు అపహరించిన సంఘటన శనివారం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని కొల్లూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విక్రం కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొల్లూర్ గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి ఆయన కుమారుడు జగదీష్ రెడ్డి ఇద్దరు కలిసి శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పొలానికి వెళ్లగా, ఆయన భార్య యాదమ్మ ఇంటివద్ద ఉండిపోయింది. ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు ఒకరు బయట ఉండి.. మరొకరు ఇంట్లోకి వెళ్లాడు. బీరువాలో ఉన్న నగదు రూ.85,000, ఆమె మెడలో నల్లపూసల దండను తెంపుకుని చేతులపై ఇనుప రాడ్డుతో దాడిచేసి పారిపోయారు. ఇంటి పక్కన ఉన్న అక్షయ అనే యువతి రాజేందర్ రెడ్డికి ఫోన్ చేసి చెప్పింది. అతను వెళ్లి చూడగా ఆమె ఏడుస్తూ కనిపించడంతో పరిసర ప్రాంతాల్లో వెతికినా దొంగలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎనిమిది ఇళ్లకు కన్నం


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం, పోలీసులు

అచ్చంపేటటౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని బోల్గట్‌పల్లి గ్రామంలో శనివారం తెల్లవారు జామున ఎనిమిది ఇళ్లకు కన్నాలు వేసి తమకు దొరికినంత దోచుకెళ్లారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో కొందరు వలసలు పోగా మరికొంత మంది రైతులు రాత్రివేళ పంట పొలాల్లోని పంటకు కాపలాగా వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో శుక్రవారం అర్ధరాత్రి గ్రామంలో అందరూ నిద్రించాక గుర్తుతెలియని వ్యక్తులు ఎనిమిది మంది ఇళ్లకు తాళాలు విరగ్గొట్టారు. ఇంటిలోని బీరువాలను ధ్వంసం చేశారు. .దాచి ఉన్న బంగారు, వెండి వస్తువులు చిందవందరగా ఉండటంతో అనుమానం వచ్చి గ్రామస్థులు అచ్చంపేట పోలీసులకు సమాచారం అందజేశారు. ముడావత్ శివ, మూడావత్ భీముడు, శీలం, సంజీవ వ్యక్తుల ఫిర్యాదుతో క్లూస్‌టీం సభ్యులు వచ్చి వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గద్వాల బస్టాండ్‌లో చోరీ...

గద్వాల క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న ఇద్దరు మహిళల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తిరావుల్‌చెర్వు గ్రామానికి చెందిన సత్యమ్మ, తబిత గద్వాలలో పనులు ముగించుకొని శుక్రవారం సాయంత్రం తమ ఊరికి బయలుదేరే క్రమంలో బస్సు ఎక్కుతుండగా సత్యమ్మ మెడలో ఉన్న తులం బంగారు గొలుసు, తబిత మెడలో ఉన్న అరతులంకు సంబంధించి పుస్తె, బంగారుగుండ్లు చోరీకి గురయ్యాయన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కోళ్లపందెం స్థావరంపై దాడులు..

మక్తల్‌రూరల్, డిసెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): మక్తల్ మండలంలోని మంథన్‌గోడ్ గ్రామ శివారులో శనివారం కోడి పందేల శిబిరంపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులు, ఎనిమిది కోడిపుంజులు, నాలుగు సెల్‌ఫోన్‌లు, నాలుగు బైక్‌లు, రూ.10,300ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

హన్వాడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆత్యకుంటాతండాకు చెందిన సబవత్ రవినాయక్(26) ఇంట్లో ఎవరూ లేని సయమంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. సంవత్సరం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న మృతుడు శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో తాడుతో ఉరేసుకున్నాడు. దీనిపై శనివారం భార్య భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్పృహ తప్పిన భక్తుడు

పదర, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఒక భక్తుడు ప్రదక్షిణలు చేస్తూ స్పృహతప్పి పడిపోయిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి సన్నిధిలో శనివారం నెలకొంది. గమనించిన కుటుంబ సభ్యులు, భక్తులు ఆ వ్యక్తి చేతిలో తాళం చేవి పెట్టి అక్కడ ఉన్న వైద్య బృందానికి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన డాక్టర్ విష్ణు అక్కడే ప్రాథమిక వైద్యం అందిస్తూ వైద్య శిబిరానికి తరలించారు.

16 నుంచి సీఎం కప్

జిల్లా స్థాయి పోటీలు

» 27 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ, నెట్‌బాల్ టోర్నీ » ముగిసిన గ్రామ, మండల స్థాయి పోటీలు


జిల్లా స్టేడియంలో మండల స్థాయి పోటీలలో పాల్గొని ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్పీ వెంకటేశ్ తదితరులు (ఫైల్)

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): 'సీఎం కప్' పోటీల సందడి పంచాయతీ, మండల స్థాయిల్లో ముగిసింది. జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఏడాది పాలన ముగిసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు 'సీఎం కప్' ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలనే ఉద్దేశంతో ర్యాలీలను అన్ని జిల్లాల్లో నిర్వహించారు. అనంతరం ఈ నెల 7, 8 తేదీల్లో పంచాయతీ, 10 నుంచి 12వ తేదీల్లో మండల స్థాయిలో పోటీలు నిర్వహించగా.. యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన వారిని న్యాయనిర్ణేతలు జిల్లా పోటీలకు ఎంపిక చేశారు.

19 వరకు పోటీలు...

జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహించనున్నారు. ఈ క్రీడా అంశాల్లో బాల, బాలికల విభాగంలో పోటీలు ఉంటాయి. 16న వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, నెట్‌బాల్, సాఫ్ట్‌బాల్, కిక్ బాక్సింగ్, 17న హకీ, స్విమ్మింగ్, రెస్లింగ్, సైక్లింగ్, ఉషూ, జూడో, హ్యాండ్‌బాల్, ఆధిపత్య, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ అంశాల్లో పోటీలు ఉంటాయి. 18న ఆర్చరీ, టేబుల్‌టెన్నిస్, లాన్‌టెన్నిస్, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్, షూటింగ్, కరాటే, తైక్వాండో పోటీలు ఉంటాయి. 19న అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, యోగా, చెస్ బాక్సింగ్ అంశాల్లో పోటీల నిర్వహణ ఉంటుంది. అదే రోజు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఇక్కడ పోటీల్లో విజయం సాధించిన వారికి ఉమ్మడి జిల్లా పోటీలు నిర్వహిస్తారా లేదా అన్నది వేచి చూడాలి. డిసెంబర్ 27 నుంచి 2025 జనవరి 2వ తేదీ వరకు కబడ్డీ, నెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు జిల్లా స్టేడియంలో నిర్వహించనున్నారు.

నాలుగు అంశాల్లో ఉమ్మడి జిల్లాలో పోటీలు..

నాలుగు అంశాల్లో ఉమ్మడి జిల్లా పోటీలు నిర్వహించనున్నారు. ఈ నెల 20న మహబూబ్‌నగర్‌లో హ్యాండ్‌బాల్, వాలీబాల్, వనపర్తిలో హకీ, నాగర్‌కర్నూల్ తైక్వాండో క్రీడా అంశాల్లో ఉమ్మడి జిల్లా పోటీలు ఉంటాయి. అనంతరం రాష్ట్ర స్థాయికి జిల్లా స్థాయిలో విజయం సాధించిన జట్లు నేరుగా వెళతాయి. 33 జిల్లా జట్లు టోర్నీలో పాల్గొంటాయి. హ్యాండ్‌బాల్, హకీ, వాలీబాల్, తైక్వాండో క్రీడా అంశాల్లో ఉమ్మడి జిల్లా జట్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయి.

యువతకు మంచి అవకాశం



గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తోంది. జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చాటాలి. ఈ నెల 16 నుంచి 19 వరకు జిల్లా స్థాయి పోటీలు అన్ని క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తాం.

-ఎస్. శ్రీనివాస్, డీవైఎస్‌వో, మహబూబ్‌నగర్

ప్రతిష్ఠాత్మకంగా పోటీలు



గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు, ప్రపంచ చాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సీఎంకప్ పోటీలు నిర్వహిస్తోంది. జిల్లా యువజన శాఖ, క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయుల సమన్వయంతో పోటీలను విజయవంతంగా నిర్వహిస్తాం.

- ఎన్పీ వెంకటేశ్, ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ఆసుపత్రి ముందు దివ్యాంగురాలి మృతి


ఆసుపత్రి ముందు మృతి చెందిన దివ్యాంగురాలు జ్యోతి

నాగర్‌కర్నూల్ క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురై చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చి దివ్యాంగురాలు జ్యోతి(33) మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. వివ రాల ప్రకారం.. తాడూ రు మండలం ఇంద్రకల్ గ్రామానికి చెందిన దివ్యాంగురాలు అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చింది. వైద్యుడు పరీక్షించి మందులు రాసి ఇచ్చాడు. మందులు వేసుకున్న మహిళ ఆటోలో ఇంటికి వెళ్లే క్రమంలో అక్కడే కుప్పకూలి మృతి చెందిం ది. ఈ సంఘటనపై ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ పుల్లారెడ్డిని వివరణ కోరగా పరిస్థితి విషమంగా ఉందని ఆమె తండ్రికి తెలిపానన్నారు. అత్యవసర చికిత్స చేసి పంపమని కోరడంతో మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై మృతురాలి బంధువులు ఆసుపత్రి ముందు స్థానిక బీఎస్పీ నాయకులతో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసులు ఆందోళనకారులను పోలీస్‌స్టేషన్ తరలించి మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

పురుగు పట్టిన బియ్యం వాపస్


బియ్యం బస్తాలను వాహనంలో తిప్పి పంపుతున్న దృశ్యం

ఖిల్లాఘణపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు గోదాం నుంచి వచ్చిన పురుగు పట్టిన బియ్యం బస్తాలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌లాల్ వాపస్ పంపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కృషి చేస్తుండగా గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పురుగు పట్టిన బియ్యాన్ని సరఫరా చేయడంతో గుర్తించిన ప్రధానోపాధ్యాయుడు 48 బియ్యం బస్తాల(24 క్వింటాళ్ల)ను వనపర్తిలోని పాత మార్కెట్ యార్డులో గల గోదాంకు తిప్పి పంపారు. కొత్త బియ్యాన్ని తెప్పించుకున్నారు. అదే సమయంలో పాఠశాలలో సహపంక్తి భోజనానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వచ్చారు. ఆశ్రమ పాఠశాలకు పురుగులు ఉన్న బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు గోదాం నిర్వాహకులు పంపడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.



భళారే.. బాలురు

● రెండు సైకిళ్లకు మూడే చక్రాలు

సాధారణంగా ఒక సైకిల్‌కు రెండు చక్రాలుంటాయి. అలాగైతే రెండు సైకిళ్లకు నాలుగు చక్రాలుండాలి. కానీ అందుకు భిన్నంగా మూడే చక్రాలున్న రెండు సైకిళ్లు తొక్కుతూ ఇద్దరు బాలురు జోరుగా హోషారుగా వెళ్తున్న దృశ్యం శనివారం అచ్చంపేట పట్టణంలో 'ఆంధ్రజ్యోతి' కంటపడింది. ఈ సందర్భంగా వారిని పలుకరించింది. అచ్చంపేట మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన మోహన్ గౌడ్, మానసల కుమారులు భాను ప్రకాశ్ గౌడ్, లక్ష్మీ నరసింహ గౌడ్. ప్రతీ రోజు ఉదయం 5.30గంటలకు ఆ సైకిల్ మీద కరాటే క్లాసులకు అచ్చంపేట పట్టణానికి వచ్చిపోతామని అన్నారు.

- పదర, (ఆంధ్రజ్యోతి)

రేషన్ బియ్యం పట్టివేత

» 356 బస్తాల్లోని 142 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్
» గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు పొలంలో మినీ రైస్ మిల్లు ఏర్పాటు?
» పట్టణానికి కూతవేటు దూరంలో దందా నడుపుతుండటం గమనార్హం


పట్టుకున్న రేషన్ బియ్యంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ

అయిజ/అయిజటౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అయిజలో శనివారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. అయిజ నుంచి ఉప్పల క్యాంపునకు వెళ్లే మార్గంలో ఓ ప్రైవేటు వ్యక్తికి చెందిన పొలంలోని మినీ రైస్ మిల్లులో నిల్వ ఉంచిన 356 బస్తాల్లోని 142 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. శాంతినగర్‌కు చెందిన భాస్కర్, పరమేష్ అనే వ్యక్తులు వివిధ గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి ఇక్కడ నిల్వ ఉంచేవారు. వారు ఏర్పాటు చేసుకున్న మినీ రైస్ మిల్లు ద్వారా సేకరించిన బియ్యాన్ని నూకలు, పిండిగా మార్చి వివిధ ప్రాంతాలకు విక్రయిస్తూ వ్యాపారం చేసేవారు. ఈ ప్రాంతంలో ఈ వ్యవహారం నడుస్తున్న విషయం ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసు అధికారులకు తెలియటంతో పక్కా సమాచారంతో వలపన్ని పట్టుకున్నారు. మినీరైస్ మిల్లులో నిల్వ ఉంచిన మొత్తం బస్తాలను సీజ్ చేసి బొలెరో వాహనాలతో అయిజలోని సివిల్ సప్లయ్ గోదాముకు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. అయిజ పట్టణానికి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో ఈ దందా జరుగుతుండటం చూస్తే పలు అనుమానాలకు తావిస్తున్నది. అక్రమార్కులు దర్జాగా మినీరైస్ మిల్లు ఏర్పాటు చేసుకుని ఈ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

● ఎర్రవల్లి, (ఆంధ్రజ్యోతి) : ఎర్రవల్లి మండల పరిధిలో అక్రమంగా తరలుతున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు కొదండాపురం ఎస్ఐ జ్యోతి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాంత్, గోపాల్ అనే ఇద్దరు వ్యక్తులు దాదాపు తొమ్మిది క్వింటాళ్ల బియ్యాన్ని బొలెరో వాహనంలో తరలి స్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కనుల పండువగా తెప్పోత్సవం

» పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు


హంస వాహనంపై తెప్పోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

మల్దకల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం దేవాలయంలో ఉదయం పంచామృతాభిషేకం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 8 గంటలకు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడిని ఆశీనులను చేసి దేవుని పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అనంతరం శేషవాహనంపై స్వామివారు పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, ఈవో సత్యచంద్రారెడ్డితో పాటు పండితులు మధుసూదనాచార్యులు, రమేశాచార్యులు, రవిఆచార్యులు, నాగరాజుశర్మ, ధీరేంద్రదాసులతో పాటు వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రథోత్సవం.....

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవ కార్యక్రమం నిర్వహించడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ కార్యక్రమం తిలకించడానికి లక్ష మందికి పైగా భక్తులు హాజరుకావచ్చుననే అంచనాతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఆలయ చైర్మన్, ఈవో తెలిపారు.

శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణోత్సవం

జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానంలో శుక్రవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుని కల్యాణోత్సవ కార్యక్రమాన్ని పండితులు కనుల పండువగా నిర్వహించారు. తిరుపతిలో జరిగినట్టుగా ఆగమ శాస్త్ర పద్ధతిలో పండితులు కల్యాణ కార్యక్రమాన్ని కొనసాగిస్తుండగా తిలకించడానికి వందల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్‌రెడ్డి, సతీమణి జ్యోతితో పాటు మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత పట్టు వస్త్రాలు సమర్పించారు. మొక్కుబడి గల దంపతులు స్వామివారికి కల్యాణ దుస్తులను విరివిగా అందజేశారు. వేద పండితులు మధుసూదనాచార్యులు, రమేశాచార్యులు, ధీరేంద్ర దాసులు, ప్రసన్నాచార్యులు, నాగరాజుశర్మల ఆధ్వర్యంలో కల్యాణ కార్యక్రమం కొనసాగింది. కల్యాణ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా తిరుపతి తిరుమల దాస సాహిత్య ప్రాజెక్టు విశ్రాంత పండితులు అప్పనాచార్యులు, సదానందశాస్త్రిలు హాజరయ్యారు. గజవాహనంపై స్వామివారిని ఊరేగించారు.


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

అంజన్న నామస్మరణలో నల్లమల

» అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం
» హనుమాన్ మహా పడిపూజ


హోమంలో పాల్గొన్న భక్తులు

పదర, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నల్లమలలో పబ్బతి ఆంజనేయ నామస్మరణ మారుమోగుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు నేటితో ముగియనుండటంతో వేలాది మంది భక్తులు, మాలాధారణ స్వాములు వివిధ ప్రాంతాల నుంచి తరలుతున్నారు. నాలుగో రోజైన శనివారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకుడు వీరయ్య శాస్త్రీ, వేద పండితులు శివార్చకం శివ ప్రసాద్ శర్మ, రఘు శర్మల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర, గవ్యాంతర పూజలు, మన్యూసూక్త, మూల మంత్ర, రుద్ర హోమాలు, నిత్యోపాసన బలిహరణ, మహా నివేదన నిరాజన మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ సమయంలో వచ్చిన భక్తులు క్యూలైన్లలో చాలా సమయం ఉండి దర్శనం చేసుకున్నారు. వచ్చిన మాలాధారణ స్వాములు ఆలయ ఆవరణంలో ఇరుముడి కార్యక్రమం పెట్టుకున్నారు. అదే విధంగా రాత్రి సమయంలో సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం స్వామి వారి ప్రతిమలను భజన మండలి ఆధ్వర్యంలో భక్తి సంకీర్తనల మధ్య గరుడ వాహన సేవలో ఊరేగింపు చేశారు. రాత్రి 10 గంటలకు మాలాధారణ స్వాముల సమక్షంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ మహా పడిపూజను అంగరంగ వైభవంగా జరిపించారు.

ఎమ్మెల్యే దంపతులు, కలెక్టర్ పూజలు

మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు, కలెక్టర్ బదావత్ సంతోష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాములు నాయక్, ఈవో రంగాచారి వారికి ఆహ్వానం పలికారు. కలెక్టర్ గర్భగుడిలో పూజలు చేపి హనుమాన్ మహా పడిపూజలో పాల్గొన్నారు. అదే విధంగా సీతారాముల కల్యాణోత్సవం మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే దంపతులచే జరిపించారు. ఆర్డీవో మాధవి, తహసీల్దార్ సురేష్ బాబు, డీటీ బీక్యా, ఆర్ఐ శేఖర్, ఆలయ డైరెక్టర్లు శ్రీను, సుబ్బదాసు, వెంకట్, ఆంజనేయులు తదితరులున్నారు.

నేడు హనుమాన్ గాయత్రి హోమం

ఐదో రోజైన ఆదివారం ఉదయం 5గంటలకే కృష్ణానది జలాలచే 108 కలశాలతో స్వామి వారి మూల విరాట్ దగ్గర మంత్రోచ్చారణలు మరో పక్క భక్తిసంకీర్తనల మధ్య మహా కుంభాభిషేకం చేపడుతారు.

అనంతరం హనుమాన్ గాయత్రి హోమం, మహా పూర్ణాహుతి చేపడుతారు.

కమనీయం.. ప్రభోత్సవం



ప్రభోత్సవాన్ని లాగుతున్న భక్తులు

మక్తల్‌రూరల్, డిసెంబర్ 14(ఆంధ్రజ్యోతి): మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం 6గంటలకు భక్తుల ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా ప్రభోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం 10గంటలకు పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో పవమాన హోమం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు నెమలి వాహన సేవ నిర్వహించారు.

నేడు రథోత్సవం

మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో ఆదివారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ప్రాణేషాచారీ, ఈవో శ్యామ్‌సుందర్ చారీ తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రానున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న పవమాన హోమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పూజారి ప్రాణేషాచారీ తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి అరవిందాచారీ, నాయకులు జగదబిరాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌తారక్‌రెడ్డి, సిద్దార్థరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, భీమేష్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి

ఇంటర్వ్యూ..

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పెంట్లవెల్లి ఎస్ఐ రామన్‌గౌడ్



పెంట్లవెల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఇసుక కావాల్సిన వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. మండలంలో ఎక్కువగా కొండూరు వాగు నుంచి ఇసుక రవాణా అవుతుంది. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంట.

సైబర్ నేరాలపై అవగాహన ఎలా కల్పిస్తున్నారు ?

ఈ మధ్య కాలంలో ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు ఫోన్‌లు ఇవ్వకుండా జాగ్రత్తపడాలి. సైబర్ నేరాల పట్ల ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నీ చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠినంగా వ్యవహరిస్తున్నాం. మండలంలోని ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం.

న్యూస్ బాక్స్

ఆలయ అభివృద్ధికి తోడ్పాటు

వెల్దండ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రం సమీపంలోని శివునిగుట్టపై వెలిసిన ప్రాచీన పాండురంగస్వామి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్యగౌడ్‌లు అన్నారు. శనివారం ఆలయ అభివృద్ధిలో భాగంగా గ్రామానికి చెందిన రంగనాథం సహకారంతో బోరును వేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మసిగుండ్ల వెంకటేష్, నాయకులు రంగయ్య, సంతోష్, దేవేందర్, శేఖర్, పురుషోత్తమాచారి, విజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కిష్టాలు, రామస్వామి, భరత్‌గౌడ్, మల్లయ్య, కొండల్, అంజయ్య ఉన్నారు.

మట్టి రోడ్డుకు మరమ్మతులు

చారకొండ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గోకారం నుంచి గోకారం గేటువరకు గుంతల మయంగా మారిన మట్టిరోడ్డుకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగడాల ఆంజనేయులు సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. ఆయన మాట్లాడుతూ నిత్యం గ్రామస్థులకు ఇబ్బందులు, ప్రమాదాలు చోటు చేసుకోకుండా మరమ్మతులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో గ్రామస్థులు అతన్ని అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

చారకొండ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కొండల్ అన్నారు. మండలంలోని గోకారం గ్రామానికి చెందిన జక్కుల అశోక్, బాదగోని శేఖర్‌లు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అశోక్‌కు రూ. 60వేలు, శేఖర్‌కు రూ. 36 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కులను శనివారం కొండల్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నగేష్, సత్తయ్య, జంగయ్య పాల్గొన్నారు.

'సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయాలి'

వంగూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికి ఇప్పటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణను ఎవరు ఆపినా ఆగేది కాదని ఆయన పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా ఏలాంటి స్వార్థం లేకుండా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు. వర్గీకరణ చేశాకే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వీరస్వామి, కృష్ణయ్య, జంగయ్య పాల్గొన్నారు.

శనీశ్వరాలయంలో పూజలు

బిజినేపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జేష్టాదేవి సమేత శనీశ్వర స్వామికి భక్తులు శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని నంది వడ్డెమాన్‌లోని శనీశ్వర స్వామికి శనివారం భక్తులు నల్లని వస్త్రాలు ధరించి పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గోపాల్‌రావు, సభ్యులు వీరశేఖర్, ప్రభాకరాచారి, చెన్నయ్య, గోపాల్‌రెడ్డి పర్యవేక్షించారు.

కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

- సంక్షేమ హాస్టళ్లల్లో ప్రారంభించిన ఎమ్మెల్యేలు, అధికారులు



విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్/ బిజినేపల్లి/ అచ్చంపేట టౌన్, మన్ననూరు/ కల్వకుర్తి/ వెల్దండ, డిసెంబ రు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అన్ని సంక్షేమ హాస్టళ్లల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్‌ను ప్రవేశపెట్టగా జిల్లాలోని వివిధ వసతి గృహాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ప్రారంభోత్సవాలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపులో భాగంగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి కలెక్టర్ బదావత్ సంతోష్ ఉయ్యాలవాడ మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ బాలికల వసతి గృహంలో కామన్ డైట్ ప్లాన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. జ్యోతిరావుపూలే సావిత్రి బాయి పూలే చిత్ర పటాలకు వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలికల వసతి గృహంలో శనివారం కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు ప్రారంభించారు. బిజినేపల్లిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం నూతన మెనూను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆవిష్కరించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అచ్చంపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర బాలికల పాఠశాలలను సందర్శించి మోనూ డైట్‌ను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 157 రెసిడెన్షియల్‌లో పాఠశాలలో పెరిగిన డైట్ చార్జీలు, 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జెస్ కాస్మోటిక్ చార్జెస్ 40శాతం పెరి గాయని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించే దిశగా ఈ రోజు నుంచి కొత్త డైట్ ప్లాన్ ప్రారంభమవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ తబితా రాణి, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం నూతన మెనూను ఆవిష్కరించిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడారు. ప్రిన్సిపాల్ కోరిక మేరకు తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా, గ్రీన్ బల్లలకు నిధులు వెంటనే మంజూరు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు గంగనమోని తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, అవంతిశంకర్, హరీష్ రెడ్డి, వాల్యానాయక్, భగవంత్ గౌడ్, మాన్యనాయక్, కత్తె ఈశ్వర్, వెంకటేష్ గౌడ్, గంగాధర్, చంద్రగౌడ్, గోవిందునాయక్, శ్రీనివాస్ గౌడ్, ఖలీల్, ముక్తార్, తహసీల్దారు శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, సీడీపీఓ సంధ్య ఉన్నారు.

అచ్చంపేటటౌన్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర బాలికల పాఠశాల లను సందర్శించి మోనూ డైట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అందరికీ కామన్ డైట్ అందుతుందని అన్నారు. అనంతరం పట్టణంలో యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామ చంద్ర యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రాజేందర్, గోపాల్‌రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు కాశన్న యాదవ్, మల్లేష్, బాలరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

● పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో వసతి గృహం అధికారి మల్లయ్య ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన సమావేశంలో హాస్టల్ స్పెషల్ అధికారి చందు నాయక్ పాల్గొని మాట్లాడారు. మన్ననూరులోని గిరిజన బాలుర వసతి గృహం, బాలికల ఆశ్రమ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో కాంగ్రెస్ శ్రేణులు అధికారులతో కలిసి పెంచిన మెనూ డైట్ బోర్డుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి అధికారులు, కాంగ్రెస్ నాయకులు సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలకిషన్, వార్డెన్లు రాములు, తిరుపతమ్మ, సాంఘిక సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ రూపాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంది హన్మంత్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు శ్రీనివాసులు, బాలమ్మ పాల్గొన్నారు.

● కల్వకుర్తి పట్టణంలోని ఎస్టీ బాలికల గురుకులంలో నూతన డైట్ ప్లాన్‌ను కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం ప్రారంభించారు. పట్టణంలోని ఎస్సీఏ బాలుర వసతి గృహంలో జిల్లా పశువైద్యాధికారి రమేష్ సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. అన్ని గురుకులాలు, వసతి గృహాల్లో ప్రిన్సిపాళ్లు, హెచ్‌డబ్ల్యూవోలు, విద్యార్థినీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● వెల్దండ : మండల పరిధిలోని గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ మెనూను ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్‌తో కలిసి ఏవో శోభారాణి ప్రారంభించారు. ఉపాధ్యాయులు బాస్కర్ తదితరులు ఉన్నారు.



బిజినేపల్లి గురుకుల పాఠశాలలో నూతన మెనూను ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



గురుకుల పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

నాణ్యమైన విద్యతోనే భవిష్యత్తు

- ఎస్టీ హాస్టళ్ల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి రాజశేఖర్



కొండనాగుల ఎస్టీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన ఐఎఫ్ఎస్ అధికారులు

బల్మూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు తమ భవిష్యత్తును వసతి గృహాల నుంచే ఎంచుకుంటారని ఐఎఫ్ఎస్ అధికారి, ఎస్టీ హాస్టళ్ల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి రాజశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆయన ఫారెస్టు అధికారులతో పాటు కలిసి వసతి గృహం విద్యార్థులతో ముచ్చ టించారు. ప్రతీ విద్యార్థి నాణ్యమైన విద్యన భ్యసించి గొప్ప వాళ్లు కావాలని ఆయన సూ చించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రాజశేఖర్, తహసీల్దార్ శ్రీకాంత్, వసతి గృహ సంక్షేమ శాఖ అధికారి రాములు, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రమాదం

- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు టన్నెల్‌లో పని చేస్తున్న డ్రైవర్ ప్రమాదవశాత్తు శుక్రవారం రాత్రి మిక్సర్ వాహనం వల్ల తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. క్షతగాత్రున్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది. నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

సీపీఎం మహాసభలకు తరలిన నాయకులు

కల్వకుర్తి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అచ్చంపేటలో జరిగిన సీపీఎం జిల్లా మహాసభలకు కల్వకుర్తి నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తరలివెళ్లారు. వాహన శ్రేణిని సీపీఎం జిల్లా నాయకుడు ఏపీ మల్లయ్య ప్రారంభించగా తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాల అమలులో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆరోపించారు. మహా సభల్లో భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ గురించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయ కులు ఆంజనేయులు, కిశోర్, బాలయ్య, యాదయ్య, భాగ్యలక్ష్మీ, మంజుల, పద్మ, జగన్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలు చేస్తాం

- తపస్ జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి



మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తామని తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో తపస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్, మెడికల్ బిల్స్, ఇ-కుబేర్ బిల్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, 317 జీవో వంటి సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై డిసెంబరు 17న ధర్మాగ్రహ దీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శేఖర్, కోశాధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి రాజశేఖర్ రావు, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బాలరాజు, కార్యవర్గ సభ్యులు భాస్కర్ రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, సతీష్‌కుమార్, విజయ్ రెడ్డి, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ, ప్రదీప్‌కుమార్, రాజేష్, నిరంజన్, నారాయణరెడ్డి, లక్ష్మణ్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- లింగాలలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌కు శంకుస్థాపన అచ్చంపేట ఎమ్మెల్యే

లింగాల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. లింగాల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అదేవిధంగా వంట గ్యాస్ సిలిండర్ 500 సబ్సిడీ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల్లో అర్హులను గుర్తించేందుకు ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు కొత్త నాగేశ్వర్‌రావు, అచ్చంపేట మార్కెట్ ఛైర్మన్ అంతటి రజితమల్లేష్, పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ డైరెక్టర్ జనార్దన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మీ పాల్గొన్నారు.



చారకొండ : ఇళ్ల సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి గణేష్

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

చారకొండ : పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారులు నివాసం ఉంటున్న ఇళ్లను పరిశీలించి మొబైల్‌యాప్‌లో వారి వివరాలను నమోదు చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి గణేష్ దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాం గౌడ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, కొండలయ్యగౌడ్, రవిగౌడ్ పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా ఉండాలి

ఊర్కొండ : ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శనివారం మండలంలోని ఊర్కొండపేట, ఇప్పపహాడ్, జకినాలపల్లి తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేసే సమయంలో నిజమైన వారిని గుర్తించాలని సూచించారు. ఎంపీవో లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం, ముస్తఫా పాల్గొన్నారు.



ఊర్కొండపేటలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణయ్య

అర్హులైన వారికే ప్రాధాన్యమివ్వండి

తాడూరు :మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అర్హులైన లబ్ధిదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో బ్రహ్మచారి అన్నారు. శనివారం మండలంలోని యాదిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి



అంబులెన్స్‌ను స్వయంగా నడుపుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్/ బల్మూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు, చిన్నంబావి మండలాలకు ప్రభుత్వపరంగా మంజూరైన 108 అంబులెన్స్ వాహనాలను శనివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కొల్లాపూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో కోడేరు, చిన్నంబావి మండలాలకు నూతనంగా మంజూరైన అంబులెన్స్ వాహనాలను మంత్రి జూపల్లి కృష్ణారావు పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేశారు. ఆయన స్వయంగా వాహనం నడుపుతూ రామాపురం గ్రామానికి చేరుకున్నారు. గ్రామాలలో అనారోగ్యానికి గురైన ప్రజలకు వైద్య సేవలు అందించే 108 వాహనాలను అందుబాటులో ఉంచినట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జిల్లా వైద్య సహాయ అధికారి డాక్టర్ వెంకట్ దాస్, వైద్యులు మునిసిపల్ పాలకమండలి సభ్యులు వైద్య సిబ్బంది, 108 సిబ్బంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

కొల్లాపూర్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కృష్ణమ నాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మంత్రి జూపల్లిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్ స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

● శనివారం బల్మూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఖదీర్, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ తారసింగ్, స్థానిక వైద్యాధికారి విజయలక్ష్మి, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- కేజీబీవీలను పరిశీలించిన డీఈవో రమేష్



బిజినేపల్లి కేజీబీవీ విద్యార్థినులకు రగ్గులను పంపిణీ చేసిన డీఈవో రమేష్

తిమ్మాజిపేట/ బిజినేపల్లి, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి) : కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను డీఈవో రమేష్ కుమార్ ఆదేశించారు. బిజినేపల్లి, తిమ్మాజీపేట మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలను శనివారం డీఈవో రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. పాఠశాల పరిసరాలను, వంటగది, స్టోర్, తరగతి గదులను పరిశీలించి పరిశుభ్రత పాటించడంతో పాటు మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, ఆహ్లాదకరమైన వాతావరణంలో వసతి కల్పించాలని సూచించారు. ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్త గాఉండాలని ఆదేశించారు. విద్యార్థుల కు కోసం పంపిణీ చేసిన బియ్యం, సరుకులు పక్కదారి పట్టిస్తే సంబంధిత ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి, తహసీల్దారు శ్రీరాములు, ఎస్‌వోలు ఉన్నారు.

అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు



జిల్లా కేంద్రంలో అయ్యప్పస్వామి ఆభరణాలను ఊరేగిస్తున్న మాలధారణ స్వాములు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో శనివారం ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆభరణాలు ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్పస్వామి తిరు ఆభరణాలు, అభిషేక విగ్రహంతో పాటు కలశాన్ని బాజాభజంత్రీలతో పురవీధుల గుండా ఊరేగిస్తూ హౌసింగ్ బోర్డుకాలనీ అయ్యప్ప దేవాలయానికి కనుల పండువగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సుందర్ గురుస్వామి, ప్రధాన కర్యాదర్శి ఖానాపురం ప్రవీణ్, కోశాధికారి సురేష్, ఆలయ అర్చకులు విజయ్‌శాస్త్రి, గురుస్వాములు జగన్మోహన్, తిరుపతయ్య, సుదర్శన్, శివ, లక్ష్మణ్, అనిల్, పరమేశ్వర్, ఉప్పల శ్రీను, నరేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ మాలధారణ ఇరుముడి

అచ్చంపేటటౌన్ : అచ్చంపేట పట్టణంలోని గోకుల్‌నగర్ పెద్దమ్మగుడి ఆలయంలో ఘనంగా హనుమాన్ మాలధారణ ఇరుముడి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. 30 మంది హనుమాన్ మాలధారణ స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అమ్రాబాద్ మండలం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో మాలవితరణ చేయనున్నట్లు స్వాములు తెలిపారు. నాయకులు రామనాథం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజలు

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో రెండో రోజు వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకుని పూజలు చేశారు. ఆదివారం అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణానికి భక్తులు తరలివస్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్లవెల్లి చంద్రయ్య, కొమ్ము రాజు, ఆకునమోని రాము యాదవ్, ఎల్ఐసీ నాగరాజు, నల్లవెల్లి రామస్వామి, కొమ్ము గోపాల్, రామస్వామి పాల్గొన్నారు.

నల్లమల చెంచులకు దుప్పట్ల పంపిణీ

దోమలపెంట, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవీ ప్రాంతంలో చెంచు గిరిజనులకు సేవచేయడం ఎంతో ఆనందాన్నిస్తుందని పరేషాన్ చారిటబుల్ ట్రస్టు ఆర్గనైజర్, ఈగలపెంటకు చెందిన మాజీ సైనికుడు కేపీరెడ్డి అన్నారు. శనివారం నల్లమలలోని వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబావి, రాయిలేటిపెంట చెంచు గూడేలలో 160 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున తమ ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్లు పంచినట్లు తెలిపారు. మున్ముందు దివ్యాంగులకు, వృద్ధులకు సహాయం చేస్తామ ని తెలిపారు. కార్యక్రమంలో చెంచువేదిక రాష్ట్ర అధ్యక్షుడు చిగుర్లమల్లికార్జున్, సార్లపల్లి మాజీ సర్పంచ్ భౌరమ్మ, దోమల పెంట మాజీ ఉప సర్పంచ్ బుదాల ప్రసాద్, జెన్‌కో 1535 యూ నియన్ రాష్ట్ర ఉపాధ్యక్షడు లవకుమార్, గ్రామస్థులు మండ్లీ వెంకటయ్య, శాంతయ్య, తిరుపతి, వీరయ్య, శంకరయ్య, వరలక్ష్మి ఈరమ్మ తదితరులు ఉన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్

- జిల్లా న్యాయాధికారి రాజేష్‌బాబు



మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి రాజేష్‌బాబు

నాగర్‌కర్నూల్ క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో నాల్గవ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సీనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయాధికారి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ డి.రాజేష్‌బాబు హాజరై మాట్లాడారు. సత్వరంగా కేసులు పరిష్కరించ డానికే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమన్నారు. కక్షిదారులంతా లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాలు రాజీ అయినచో సమయాభావం ఖర్చులు ఆదా అవుతాయన్నారు. ఇరుపక్షాలు కక్షలు, కార్పణ్యాలు లేకుండా సంతోషంగా జీవించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మౌనిక, రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎన్. శ్రీనిధి, న్యాయ శాఖ ఉద్యోగులు, న్యాయవాదులు, కక్షిదారులు, పత్రికా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజామార్గం

- న్యాయాధికారులు శ్రీదేవి, కావ్య

కల్వకుర్తి : రాజీమార్గమే రాజ మార్గమని కల్వకుర్తికోర్టు న్యాయాధికారులు శ్రీదేవి, కావ్య అన్నారు. కల్వకుర్తి కోర్టులో శనివారం లోక్ అదాలత్ జరిగింది. 641కేసుల్లో జరిమానా రూ.6,15,990 జరిమానా విధించారు. అంతకు ముందు వారు మాట్లాడుతూ చిన్నచిన్న విషయాలపై గొడవలకు పోకుండా సామ రస్యంగా మాట్లాడుకుంటే పరిష్కారం దక్కుతుందని సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి సీఐ బి.నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, న్యాయవాదులు బృంగి అమరేందర్, వెంకటరమణ, లక్ష్మణశర్మ, న్యాయవాదులు పాల్గొన్నారు.